భద్రతనిస్తూ.. భవిత కల్పిస్తూ

- ఆవిర్భవించిన వైఎస్సార్‌సీపీ
- సంక్షేమంలో అన్ని రాష్ట్రాలకు సీఎం జగన్ ఆదర్శం
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే వాసుపల్లి



29వ వార్డులో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

డాబాగార్డెన్స్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పన్నెండేళ్లు పూర్తి చేసుకుని పదమూడవ ఏట అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. 29వ వార్డు పరిధి జగదాంబ జంక్షన్ వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద వార్డు అధ్యక్షుడు పీతల వాసు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. ముందుగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి సుదీర్ఘకాలం పాటు 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కాగానే సమస్యల పరిష్కారంలో దేశానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేస్తూ జై జగన్ నినాదాలు చేశారు. సీఎం జగన్ పరిపాలన చూస్తుంటే మరో ముప్పై ఏళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా ఉండడం ఖాయమన్నారు. గత మూడున్నరేళ్లలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసి దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. ఇన్వెస్టర్స్ సమ్మిట్–2023లో ఎప్పుడూ రాని అనేక మంది ప్రతినిధులు వచ్చి రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారంటేనే రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని తెలుస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నీలాపు లక్ష్మి, బుద్దల అనురాధ, కోరాడ సురేష్, కర్రి నీలకంఠం ,బొడ్డేటి ప్రసాద్, లండా రమణ, బోని దేవా, దూడ అప్పారావు, కంటుముచ్చు సాగర్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో..

జీవీఎంసీ 39వ వార్డు లక్ష్మీ టాకీస్ జంక్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సనపల రవీంద్రభరత్, నల్లబాబు, తిత్తి కృష్ణ, సతీష్, బాబ్జి, సలీం, విజయ్, ఇబ్రహీం, ఆది, కోటి, వేణు, అనీల్‌కుమార్, శ్రీను, కనకమహాలక్ష్మి, పైడిరత్నం తదితరులు పాల్గొన్నారు.



39వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కొల్లి సింహాచలం

జ్ఞానాపురం పార్టీ కార్యాలయంలో..

కంచరపాలెం: జ్ఞానాపురం పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 12వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఆదర్శ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ముందుగా దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వృద్ధులకు పండ్లు అందజేశారు. వేళంగి జిరావు, ఆర్.శ్రీను, అన్నపూర్ణదేవి, కల్యాణ్, ప్రసాద్, రవీంద్ర, ఆనంద్, ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు

35వ వార్డులో..

జగదాంబ : వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం దక్షిణ నియోజకవర్గంలోని 35వ వార్డులో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, ఇందిరా సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పార్టీ జెండా ఎగురవేశారు. అంబేద్కర్ తర్వాత రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ 35వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీశంకర్, మైనారిటీ విభాగం నాయకుడు జహంగీర్, ఆలయ ధర్మకర్త రమణమ్మ, వార్డు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

27వ వార్డులో..

సీతమ్మధార: దొండపర్తి 27వ వార్డులో వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాందించుకున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.అజయ్‌రెడ్డి, కె.మధు, గురుమూర్తి, చిట్టిబోయిన శివరమణ, త్రినాథ్, అన్నపూర్ణ, రమణమ్మ, కుమారి, కనకమాలక్ష్మి, అప్పలరెడ్డి, శివారెడ్డి, అప్పలరాజు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

33వ వార్డులో..

అల్లిపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం 33వ వార్డు అధ్యక్షుడు రంథి గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరమెట్టలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు ఆడారి వెంకట మహేష్, కణితి బ్రహ్మం, శివ, శ్రీను, కృష్ణారెడ్డి, గురుస్వామిరెడ్డి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



27వ వార్డు వేడుకల్లో పాల్గొన్న జాన్‌వెస్లీ



33వ వార్డులో పతాకావిష్కరణ చేస్తున్న రంథి గోపి

దక్షిణలో ఇలా..

- ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- మొత్తం బూత్‌ల సంఖ్య 14
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 9,372 మంది పట్టభద్రులు



దక్షిణ నియోజకవర్గం

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక సోమవారం జరగనుంది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 14 బూత్‌లున్నాయి. ఎన్నికకు సంబంధించి పోలింగ్ బూత్‌లు సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రానికే ఎన్నికల సామగ్రి పోలింగ్ బూత్‌లకు చేరింది. పోలీసులు కూడా బూత్‌లకు చేరుకున్నారు. నియోజకవర్గంలో గల 14 పోలింగ్ బూత్‌లకు సంబంధించి 9,372 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఓటర్లు ఇలా..

- అత్యధికంగా బూత్ నెంబరు 296లో 1296 మంది ఓటర్లు ఉన్నారు.
- అత్యల్పంగా బూత్ నెంబరు 258లో 217 మంది ఓటర్లు ఉన్నారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి 9,372 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 14 బూత్‌లకు గాను బూత్ నెంబరు 249లో 948 (సీరియల్ నెంబరు 22798 నుంచి 226722 వరకు) మంది, బూత్ నెంబర్ 250లో 518 (సీరియల్ నెంబరు 226723 నుంచి 227230 వరకు) మంది, 251లో 679 (సీరియల్ నెంబరు 227231 నుంచి 227888 వరకు) మంది, 252లో 516 (సీరియల్ నెంబరు 227889 నుంచి 228392 వరకు), 253లో 1022(సీరియల్ నెంబరు 228393 నుంచి 229390 వరకు), 254 బూత్‌లో 883 (సీరియల్ నెంబరు 229391 నుంచి 230249 వరకు), 255లో 823 (సీరియల్ నెంబరు 230250 నుంచి 231051 వరకు), 256 బూత్‌లో 1296 (సీరియల్ నెంబరు 231052 నుంచి 232310 వరకు), 257లో 949 (సీరియల్ నెంబరు 232311 నుంచి 233231 వరకు), 258లో 217(సీరియల్ నెంబరు 233232 నుంచి 233441 వరకు), 259లో 290 (సీరియల్ నెంబరు 233442 నుంచి 233721వరకు), 260లో 680 (సీరియల్ నెంబరు 233722 నుంచి 234392వరకు), 261లో 247(సీరియల్ నెంబరు 234393 నుంచి 234635 వరకు) మంది ఓటర్లుండగా బూత్ నెంబరు 262లో 304 (సీరియల్ నెంబరు 234636 నుంచి 234927 వరకు) మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

పోలింగ్ స్టేషన్లు ఇవే..

- పోలింగ్ బూత్‌నెంబరు 249: కలెక్టర్ కార్యాలయం సమీపాన గల రామకృష్ణమిషన్ హైస్కూల్, శారద బాలవిహార్.
- పోలింగ్ బూత్ నెంబరు 250: రెవెన్యూ గెస్ట్‌హౌస్ వెనుక గల రామకృష్ణమిషన్ హైస్కూల్, శారద బాలవిహార్.
- పోలింగ్ బూత్ నెంబరు 251: దండుబజార్‌లో గల ఎంవీడీ జీవీఎంసీ ఎలిమెంట్రీ అండ్ హైస్కూల్.
- పోలింగ్ బూత్ నెంబరు 252: దండుబజార్‌లో గల ఎంవీడీ జీవీఎంసీ ఎలిమెంట్రీ అండ్ హైస్కూల్.
- పోలింగ్ బూత్ నెంబరు 253: ఏవీఎన్ కాలేజీ హైస్కూల్ మెయిన్ బిల్డింగ్ రూమ్‌నెంబరు–1.
- పోలింగ్ బూత్ నెంబరు 254: ఏవీఎన్ కాలేజీ హైస్కూల్ మెయిన్ బిల్డింగ్ రూమ్‌నెంబరు–9.
- పోలింగ్ బూత్ నెంబరు 255: పాతబస్టాండ్ వద్ద నున్న జీవీఎంసీ శ్రీ జ్ఞానేశ్వర ఎలిమెంట్రీ స్కూల్.
- పోలింగ్ బూత్ నెంబరు 256: డాబాగార్డెన్స్‌లో గల ప్రేమ అప్పర్‌ప్రైమరీ స్కూల్, రూమ్ నెంబరు–1.
- పోలింగ్ బూత్ నెంబరు 257: డాబాగార్డెన్స్‌లో గల ప్రేమ అప్పర్ ప్రైమరీ స్కూల్, రూమ్ నెంబరు–3.
- పోలింగ్ బూత్ నెంబరు 258: న్యూకాలనీలోని కేఎస్‌ఎమ్ గర్ల్స్ హైస్కూల్, గ్రౌండ్‌ఫ్లోర్, న్యూబిల్డింగ్.
- పోలింగ్ బూత్ నెంబరు 259: న్యూకాలనీలో గల కేఎస్‌ఎమ్ గర్ల్స్ హైస్కూల్, గ్రౌండ్‌ఫ్లోర్, న్యూబిల్డింగ్.
- పోలింగ్ బూత్ నెంబరు 260: న్యూకాలనీలోని కేఎస్‌ఎమ్ గర్ల్స్ హైస్కూల్,రూమ్ నెంబరు–2.
- పోలింగ్ బూత్ నెంబరు 261: న్యూకాలనీలోని కేఎస్‌ఎమ్ గర్ల్స్ హైస్కూల్, రూమ్‌నెంబరు–3.
- పోలింగ్ బూత్ నెంబరు 262: రైల్వే న్యూకాలనీలోని జీవీఎంసీ హైస్కూల్, రూమ్ నెంబరు–2.

క్లుప్తంగా

సూర్యనారాయణమూర్తి పాదాలను తాకిన కిరణాలు



సూర్యనారాయణమూర్తి మూలవిరాట్టును తాకిన కిరణాలు

అల్లిపురం: వెంకటేశ్వరమెట్ట అలమేలు మంగమ్మ ఆలయంలోని శ్రీ సూర్యనారాయణ మూర్తి మూలవిరాట్టును ఆదివారం సూర్యకిరణాలు తాకాయి. ఆలయ అర్చకుడు పాణంగిపల్లి కేశవాచార్యులు స్వామికి విశేష పూజలు చేశారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల మధ్య ఈ విశేషం జరిగినట్లు తెలిపారు. ప్రతి ఏడాది మూడు రోజుల పాటు ఇలా జరుగుతుందని ఆయన తెలిపారు.

16న మహా నారాయణ సేవ



రేణుక యల్లమ్మ అమ్మవారు

అల్లిపురం: కెప్టెన్ రామారావు జంక్షన్‌లో వెలసిన రేణుక యల్లమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం మహా నారాయణసేవ నిర్వహించనున్నట్లు కళా హాస్పటల్ అధినేత, వైఎస్సార్‌సీపీ నాయకుడు పైడి రమణమూర్తి తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 27, 28 తేదీల్లో అమ్మవారి వార్షిక జాతర ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. దీంట్లో భాగంగా అమ్మవారి మహా నారాయణసేవ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కర్రి నీలకంఠం, కమిటీ సభ్యుడు, ఉపాధ్యక్షుడు కొణతాల గణేష్, బొడ్డు పోలారావు, వాసుపల్లి నారాయణ, తమరపు మధు పాల్గొన్నారు.

'బుల్లయ్య' విద్యార్థుల బీచ్ క్లీన్



బీచ్‌క్లీన్‌లో పాల్గొన్న బుల్లయ్య కళాశాల ఎంసీఏ విద్యార్థులు

డాబాగార్డెన్స్: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఎంసీఏ విద్యార్థులు ఆదివారం బీచ్ క్లీన్ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఉమా డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉమాశంకర్, చిరివేళ్ల సాయి మహంతీర్, స్వచ్ఛంద సేవకుడు భార్గవ్ వంశీ, బొండా ప్రియాంక, ద్వారపురెడ్డి పావని, ప్రసన్న, పూజిత, మెట్ల నాగరాజు, కె. బారన్, వీరబాబు, రవి, అనంత్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

డాబాగార్డెన్స్: యువ గళాల నుంచి జాలువారిన రసరమ్య సినీ గీతాలు ప్రేక్షకులను అలరించాయి. అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా ఆదివారం రాగమయి సాంస్కృతిక సంస్థ నిర్వహించిన సినీ సంగీత విభావరి మైమరిపించింది. యువ గాయకుడు గంటి అభినయ స్వరానికి అనుగుణంగా గాయనీమణులు సత్యశ్రీ, నిషిత, లయ, జోషిత, సాత్విక, కందర్పరాధ, జ్యోతి, జగదాంబ తదితరులు శ్రావ్యంగా ఆలపించిన గీతాలు అకట్టుకున్నాయి. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంగీత విభావరికి మెలోడి క్రియేటర్స్ సీహెచ్ సత్యనారాయణ బృందం, గాయకుడు ఎం. త్రినాథ్ తదితరులు సహకరించగా, కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రాధారాణి వ్యవహరించారు.

వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

- డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి
- రైల్వే హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి

తాటిచెట్లపాలెం: రైల్వే ఉద్యోగులు, అధికారుల కోసం వాల్తేర్ డివిజన్ ఆదివారం దొండపర్తిలోని రైల్వే హాస్పిటల్‌లో న్యూరో, కార్డియాలజీ సమస్యలపై ఉచిత వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించింది. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ తిరు అరుల్ జోతి పర్యవేక్షణలో రైల్వే ఆస్పత్రి వైద్యుల బృందం సేవలందించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మాట్లాడారు. వ్యక్తిగత ఆరోగ్యం, పోషణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి రైల్వే ఉద్యోగి, సిబ్బంది బాధ్యతని పేర్కొన్నారు. నిర్దేశిత సమయాల్లో ఇటువంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైల్వే ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకోవాలని ఉద్యోగులకు ఆయన సూచించారు. అధికారులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వారికి నాణ్యమైన వైద్యం అందించే ఉద్దేశంతో ఈ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌ఎం చెప్పారు. మెడికల్ క్యాంప్‌లో సుమారు 57 మంది అధికారులు, 3 కుటుంబాల సభ్యులు వైద్య పరీక్షలు చేయించుకోగా.. వీరిలో కొత్తగా నలుగురు హైపర్ టెన్షన్‌తో, ఇద్దరు డయాబెటిస్ మెల్లిటస్‌తో, ఇద్దరు ఇష్కెమిక్ హార్ట్ డిసీజస్‌తో బాధపడుతున్నట్లు కనుగొన్నారు. వీరిలో అవసరమైన వారికి తదుపరి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్ ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

నీలమ్మ వేపచెట్టు అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు



నీలమ్మ వేపచెట్టు అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి దంపతులు

అల్లిపురం: నీలమ్మ వేపచెట్టు అమ్మవారిని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే స్వయంగా పూజలు చేశారు. శివరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి సేవలో పాల్గొనలేకపోయినందున ఇప్పుడు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

కంచరపాలెం: ఆపన్నుల ఆకలి తీరిస్తే అంతకు మించిన తృప్తి ఉండదని స్వామి వివేకానంద మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దాసరి బుజ్జి అన్నారు. జ్ఞానాపురంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆదివారం పేదలకు నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆదినారాయణ, వాసు, రవి విఠల్, కొల్లా జగదీశ్వరరావు, రాపాక యాదవ్, ఎల్లాజీరావు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి చేనేత ఉత్పత్తుల ప్రదర్శన

బీచ్ రోడ్డు: క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(సీసీఏపీ) ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ బజార్ పేరుతో చేనేత హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు సీసీఏపీ సంయుక్త కార్యదర్శి రేణుకా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. దసపల్లా హిల్స్‌లోని గాంధీ కమ్యూనిటీ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో బొబ్బిలి చీరలు, పొందూరు ఖాదీ వస్త్రాలు, కళాఖండాలు, స్కోల్ అండ్ మార్బల్ గులక రాళ్లు, చేతితో అత్యంత కళాత్మకంగా తయారు చేసిన అనేక రకాల ఆకృతుల్లో తాటాకు బుట్టలు, బంజార సూది వర్క్ వంటివి అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటలకు వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు.

కళాకారుల క్రికెట్ విజేత డాల్ఫిన్ డాన్



విజేతగా నిలిచిన డాల్ఫిన్ డాన్

డాబాగార్డెన్స్: కళాకారుల క్రికెట్ టోర్నమెంట్‌లో డాల్ఫిన్ డాన్ విజయం సాధించింది. రెడ్ హిల్స్ రైడర్స్ ద్వితీయ స్థానంలో నిలిచింది. గత మూడు రోజులుగా సాగిన కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. వైజాగ్ ఆర్టిస్ట్స్ క్రికెట్, సత్‌గీత్ క్రియేషన్స్, శ్రీవిష్ణు స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానాపురం సోఫియా జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో పోటీలు జరిగాయి. ఫైనల్ పోటీలో ఇరుజట్లు పోటాపోటీగా తలపడ్డాయి. 6 వికెట్ల తేడాతో రెడ్ హిల్స్ రైడర్స్ జట్టుపై డాల్ఫిన్ డాన్ గెలుపొందింది. మహిళల విభాగంలో నైటింగేల్ టీంపై మదర్ థెరిసా జట్టు గెలుపొందింది. ఈ సందర్భంగా నిర్వాహకుడు గణేష్ రథో మాట్లాడుతూ ప్రజలకు తమ కళ ద్వారా వినోదాన్ని పంచే కళాకారులకు క్రికెట్ టోర్నమెంట్ ఒక ఆటవిడుపులా మారిందన్నారు. ప్రొఫెషనల్ క్రీడాకారులు మాదిరిగానే కళాకారులు కూడా విజయం కోసం పోరాడడం గొప్ప విషయమన్నారు. క్రీడల్లో ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా క్రీడా స్ఫూర్తి అన్నది మనిషి జీవితానికి ఒక టానిక్‌లా పని చేస్తుందన్నారు. రెడ్డెం యాదకుమార్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కళాకారుల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సినీ, బుల్లి తెర, రంగస్థల కళాకారులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది కూడా మరింత ఉత్సాహభరిత వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త ఎస్. ఫణిస్వామి, భూమాత ఈడీ కిరణ్, సంగీత కళాకారుల అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్దన్, రాపేటి అప్పారావు, మోహన్, వినోదిని, ప్రకాష్, నటులు నాంచారయ్య, టి. ధనుంజయ, శివజ్యోతి, హేమ తదితరులు పాల్గొన్నారు.

మండిన 'సన్' డే



నిర్మానుష్యంగా బీఆర్ రెడ్డి జంక్షన్



జనసంచారం లేక బోసిపోయిన చావులమదుం రోడ్డు

అల్లిపురం: ఎండలు మండుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండల తీవ్రత పెరిగింది. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఆదివారం ఉదయం నుంచి ఎండ విరగకాయడంతో ప్రజలు బయటికి రావడానికి భయపడ్డారు. రోడ్డుపై జనసంచారం లేక నిర్మానుష్యంగా కనిపించాయి. శీతల పానీయాలు, కొబ్బరి బొండాలు, పండ్ల రసాలు, లస్సీ, మజ్జిగ దుకాణాల వద్ద రద్దీ ఏర్పడింది. సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఒకేలా బయటికి రావడానికి ఎవరూ పెద్దగా సాహసించలేదు. ఆదివారం నగరంలో 33 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు అయినట్లు సమాచారం.



బోసిపోయిన అల్లిపురం మెయిన్ రోడ్డు

వైభవంగా అప్పన్నకు ఆర్జిత సేవలు



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు




యజ్ఞోపవీతం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి 8గంటల వరకు స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అలంకరించి కల్యాణమండపంలోని వేదికపై అధిష్టంపజేశారు. 108 స్వర్ణసంపెంగ పుష్పాలతో స్వామికి అష్టోత్తరశతనామావళి పూజ చేశారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ నాయుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా నిత్యకల్యాణం

వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం నిత్యకల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేసి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఉత్సాహంగా ఈత పోటీలు



ఈత పోటీలను ప్రారంభిస్తున్న సనపల వరప్రసాద్, పాల్గొన్న బాలలు

మురళీనగర్: మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులోని స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం ఈత పోటీలు ఉత్సాహంగా జరిగాయి. వీటిని పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన స్విమ్మర్లు పోటీపడ్డారు. వైశాఖి స్పోర్ట్స్ పార్కు, డెకథ్లాన్ స్పోర్ట్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో 106 మంది పాల్గొనగా.. వీరిలో 62 మంది చిన్నారులు ఉన్నారు. వయసుల వారీగా పోటీలు జరిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి సనపల వరప్రసాద్, భారత వాయు సేన రిటైర్డ్ వారంట్ ఆఫీసర్ వాకర్ సోమనాథ్ సాహూ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పార్క్ కార్యదర్శి పి.నాగరాజు, ఉపాధ్యక్షులు బోయపాటి శ్రీనివాస్, శాంత భూషణ్, కోశాధికారి కె.కుర్మారావు, కె.సురేష్, సంయుక్త కార్యదర్శి బి.త్రినాథ స్వామి, కార్యవర్గ సభ్యులు మళ్ల రామకృష్ణ, పల్లా చంద్రమౌళి, కనకరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

20 మందికి 'విటమిన్–డి' పరీక్షలు



రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఆరిలోవ: జీవీఎంసీ 10వ వార్డు రవీంద్రనగర్‌లో సేవా స్ఫూర్తి అసోసియేషన్ భవనంలో అపోలో దయాగ్నోస్టిక్ సిబ్బంది ఆదివారం 'విటమిన్–డి' పరీక్షలు చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండు, నాలుగు ఆదివారాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఉచితంగా బీపీ, మధుమేహ పరీక్షలతో పాటు మహిళలకు రూ.1850 విలువ చేసే విటమిన్–డి పరీక్షలు రూ.199కి చేశారు. దీంతో 20 మంది స్థానిక మహిళలు ఈ అవకాశం వినియోగించుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఒమ్మి అప్పలరాజు తెలిపారు. ఈ శిబిరంలో 70 మందికి ఉచితంగా బీపీ, మధుమేహ పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు.